# Jagananna Thodu Scheme Guideline in Telugu PDF Download

ఏపీలో సంక్షేమ పథకాల అమలుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దూకుడు పెంచారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరస్తున్నారు. ఇప్పుడు జగనన్న తోడు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా తోపుడు బళ్లు, రోడ్ల పక్కన వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారుల్ని ఆదుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు జగనన్న తోడు పేరుతో పథకాన్ని తీసుకొచ్చింది. ఆ వ్యాపారులకు వడ్డీ లేకుండా పది వేల రూపాయలు రుణం ఇవ్వనున్నారు. ప్రభుత్వం ప్రస్తుతం 10 లక్షల మంది చిరు వ్యాపారులను గుర్తించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వారందరికీ గుర్తింపు కార్డులు జారీ చేసి, వాటి ఆధారంగా 'జగనన్న తోడు' పథకం ద్వారా బ్యాంకులతో వడ్డీ లేకుండా రూ.10వేలు రుణం ఇప్పించేందుకు రంగం సిద్ధం చేసింది.

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు ఈ పథకం కోసం గ్రామ, వార్డు వలంటీర్లు 6,33,737 మంది వీధి వ్యాపారుల రికార్డులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. వీటిలో 3,58,811 దరఖాస్తుల్ని బ్యాంకులకు సమర్పించగా.. 1,70,060 దరఖాస్తులకు ఆమోదం తెలిపాయి. మిగతావి పరిశీలనలో ఉన్నాయి. గుర్తింపు కార్డులు ఉన్న వారికి రూ.పది వేల వరకు రుణాలు విరివిగా ఇవ్వాలని సీఎం రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో చెప్పారు. జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించింది. అర్హుల జాబితాలను గ్రామ, వార్డు సచివాలయాల నోటీసు బోర్డుల్లో ఉంచి సామాజిక తనిఖీ నిర్వహిస్తారు. ఇప్పటి వరకు బ్యాంకు అకౌంట్ లేని వారికి కొత్తగా పొదుపు అకౌంట్ ప్రారంభించేలా వాలంటీర్లు సాయం చేస్తున్నారు.

జగనన్న తోడు అర్హతల విషయానికి వస్తే.. గ్రామాలు, పట్టణాల్లో సుమారు 5 అడుగుల పొడవు, ఐదు అడుగుల వెడల్పు స్థలంలో, అంతకంటే తక్కువ స్థలంలో శాశ్వత లేక తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకుని ఉండాలి. రోడ్డు పక్కన, పుట్‌పాత్‌ల పైన, ప్రజా, ప్రైవేట్ స్థలాల్లో తోపుడు బండ్లపై వ్యాపారాలు చేసుకుంటున్న వారు, తల మీద గంపలో వస్తువులు మోస్తూ అమ్ముకునే వారూ అర్హులే. సైకిల్, మోటార్ సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసుకునే వారు.. చిరు వ్యాపారి వయస్సు 18 ఏళ్లు నిండి ఉండాలి. కుటుంబ ఆదాయం గ్రామాల్లో నెలకు రూ.10 వేల లోపు, పట్టణాల్లో రూ.12 వేల లోపు కలిగి ఉండాలి. ఆధార్, ఓటరు కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన ఇతర గుర్తింపు కార్డు కలిగి ఉండాలి.

**How to apply**

1. Applicants must approach the village/ ward secretaries.
2. After processing at the Ward / Villages Secretariat, the District Collectors send the applications to the banks for processing.
3. Applications will be examined and the loans will be disbursed to the beneficiaries by the banks directly transferring the loan amount up to ₹10,000 (As requested by the beneficiaries).
4. Village and Ward Secretariat will consult with the bankers and formulate the interest payment policy.